సాక్షి
రంగారెడ్డి
ఆదివారం, 26, ఫిబ్రవరి, 2023



## ఎయిర్‌పోర్టులో బంగారం పట్టివేత

శంషాబాద్: అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుంచి ఎమిరెట్స్ ఎయిర్‌లైన్స్ ఈకే-528 విమానంలో శనివారం ఉదయం వచ్చిన ప్రయాణికుడిని తనిఖీ చేయగా లోదుస్తుల్లో దాచిన రూ.47 లక్షల విలువ చేసే బంగారాన్ని పట్టుకున్నట్లు వెల్లడించారు.

## ఓయూ పాలన భవనం చుట్టూ ముళ్లకంచె

గన్‌మెన్ల కోసం వీసీ దరఖాస్తు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పాలన భవనానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. చుట్టూ ముళ్ల కంచె వేశారు. విద్యార్థులు తరచూ పాలన భవనంలోకి వచ్చి అధికారులు, ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తున్నారు. గేట్లను మూసేస్తున్నా ప్రహరీ పైనుంచి దూకి లోనికి ప్రవేశిస్తున్నారు.

## 'ఐఎస్‌బీ'ని సందర్శించిన ఐరాస బృందం

రాయదుర్గం: ఐక్యరాజ్యసమితి రాయబారుల ప్రతినిధి బృందం గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌ను శనివారం సందర్శించారు. ఐఎస్‌బీ క్యాంపస్‌లో ఐక్యరాజ్య సమితికి చెందిన 11 మంది సభ్యుల ఉన్నతస్థాయి రాయబారుల ప్రతినిధి బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆ బృందం ఐఎస్‌బీ విద్య, పరిశోధన, ర్యాంకింగ్‌ను పరిశీలించి ప్రశంసించింది. ఐఎస్‌బీతో సహకరించేందుకు ఈ బృందం తమ సుముఖత వ్యక్తం చేసింది.

## న్యూస్‌రీల్

### ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఆరుగురిపై కేసు

అబ్దుల్లాపూర్‌మెట్: ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై కేసు నమోదు చేయాలని తహసీల్దార్ అనితారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాల ప్రకారం.. గౌరెల్లి గ్రామ సర్వేనంబర్ 206లోని ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించారని సర్పంచ్ మల్లేశ్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు సదరు భూమిని పరిశీలించగా గ్రామానికి చెందిన ధనుగారి శ్రీనివాస్, శోభ, ధనుగారి ప్రసాద్, పోచగోని వరలక్ష్మి, గణేశ్, కిట్టు గ్రామకంఠం పత్రాలు చూపిస్తూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నట్లు నిర్ధారించారు. వీరు నాటిన రాతి కడీలను తొలగించడంతో పాటు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఈ మేరకు కేసు నమోదైంది.

### పెంటోజీకి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



ఇబ్రహీంపట్నం: ఆర్టీసీ డ్రైవర్, కళాకారుడు పెంటోజీ స్వామి వివేకానంద లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. పర్యావరణ పరిరక్షణ, ర్యాగింగ్ దుష్ప్రభావాలు, విద్యార్థులు, యువతలో దురలవాట్లను దూ రం చేసేందుకు ఇచ్చిన కళాప్రదర్శనలకు గానూ జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు పెంటోజీని ఎంపిక చేశారు. ఆదివారం రవీంద్రభారతిలో అవార్డు అందుకోనున్నారు.

### ఏఐసీసీ ప్లీనరీలో జిల్లా నేతలు



ప్లీనరీ సమావేశాలకు హాజరైన నాయకులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ వేదికగా శనివారం నిర్వహించిన ఏఐసీసీ ప్లీనరీ సమావేశాలకు కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు వీర్లపల్లి శంకర్, జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, చిలుక మధుసూదన్, దేప భాస్కర్‌రెడ్డి, చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



నేదునూరు మోడల్ స్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు అవగాహన ఉషారాణి

కందుకూరు: నేదునూరు పరిధిలోని మోడల్ స్కూల్‌ను శనివారం ఆదర్శ పాఠశాలల అదనపు డైరెక్టర్ ఉషారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకాడమిక్ మానిటరింగ్‌లో రికార్డులను పరిశీలించారు. వార్షిక పరీక్షల సన్నద్ధతపై పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి మంజరి, ప్రిన్సిపాల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### భార్యతో గొడవపడి వ్యక్తి అదృశ్యం



రవీందర్ (ఫైల్)

కడ్తాల్: భార్యతో గొడవ పడి వ్యక్తి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని పల్లెచెలకతండాలో శనివారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాలు.. తండాకు చెందిన ఇస్లావత్ రవీందర్(35) ఈ నెల 16న భార్య లలితతో గొడవపడి, ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆరోజు నుంచి సెల్‌ఫోన్ స్విచాఫ్ చేశాడు. బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఫలితం కనిపించలేదు. తొమ్మిది రోజులైనా రవీందర్ తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. రవీందర్ భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ హరిశంకర్‌గౌడ్ తెలిపారు.

# ఆగని ఆక్రమణలు

### అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు

- శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో పదెకరాలు కబ్జా
- సుల్తాన్‌పల్లి సర్కారు భూమిలో ప్రైవేటు వ్యక్తులకు పట్టా హక్కులు
- మాయమవుతున్న చెరువులు, కుంటలు, వరద కాల్వలు
- కోట్ల రూపాయలు దండుకుంటున్న అక్రమార్కులు
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: కంచే చేను మేసిన చందంగా మారింది పలువురు రెవెన్యూ అధికారుల పనితీరు. ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాల్సిన వీరే అక్రమార్కులకు సహకరిస్తూ అన్యాక్రాంతానికి వారధిగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఫలితంగా జిల్లాలోని కోట్లాది రూపాయల విలువ చేసే సర్కారు భూములు పరాధీనమవుతున్నాయి. వీటికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అప్పనంగా అమ్మేస్తున్నారు. కొంతమంది నిక్కచ్చిగా వ్యవహరించే అధికారులు బదిలీ అయిన తర్వాత అక్రమార్కులు మళ్లీ తమ పంథాను అమలు చేస్తున్నారు.



ఇంజాపూర్‌లో గ్రామ కంఠం భూమిని కాపాడాలని కోరుతూ స్థానికుల రాస్తారోకో (ఫైల్)

**శంషాబాద్‌లో ప్రభుత్వ భూమి**

శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని రూ.150 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై రియల్టర్ల కన్నుపడింది. కొంతమంది నకిలీ పత్రాలు సృష్టించి ఈస్థలంలో వెంచర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కొండలు, గుట్టలతో నిండి ఉన్న ఈ ప్రాంతానికి అధికారులు కనీస రక్షణ చర్యలు చేపట్టకపోవడం, హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం ఆక్రమణదారులకు కలిసి వస్తోంది.

**సుల్తాన్‌పల్లిలో నకి'లీలలు'**

సుల్తాన్‌పల్లిలోని సర్వే నంబర్ 129, 142లలో 25.10 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 2007లోనే అప్పటి ప్రభుత్వం పేదలకు ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇచ్చింది. విలువైన ఈ భూములను రెవెన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి, పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ ఆందోళనకు దిగినా పట్టించుకునే నాథుడే లేడు.

**ఎర్రబోడలో**

దావుద్‌గూడ సర్వే నంబర్ 2లో 40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, ఇప్పటికే చాలా వరకు కబ్జా చెరలో చిక్కుకుంది. రాజేంద్రనగర్ డివిజన్ ఎర్రబోడలో సర్వే నంబర్ 7లో వెయ్యి గజాల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైంది. దీనికి నకిలీ పత్రాలు సృష్టించిన కొంతమంది గుట్టలను చదను చేసి ఆక్రమిస్తున్నా రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. బడంగ్‌పేట్ సర్వే నంబర్ 119లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే చాలా వరకు అన్యాక్రాంతమైంది.

**రూ.30 కోట్ల విలువైన భూమిపై కన్ను**

హయత్‌నగర్- ఇంజాపూర్ రోడ్డులోని ఆన్మగల్ సర్వే నంబర్ 191లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోంది. కొంతమంది ప్రభుత్వ భూమి చుట్టూ ఉన్న ఫెన్సింగ్‌ను తొలగించి రోడ్డు నిర్మిస్తున్నారు. సుమారు రూ.30 కోట్ల విలువైన ఈ భూమిని కాపాడటంలో రెవెన్యూ అధికారులు విఫలమవుతున్నారు. మీర్‌పేట్ మున్సిపాలిటీ జిల్లెలగూడ సర్వే నంబర్ 124లోని ప్రభుత్వ భూమి కబ్జాపై అధికారులకు ఫిర్యాదులు వెలువెత్తాయి.

**పార్కు స్థలాలు మాయం**

పాత వెంచర్లలో ప్రజావసరాల కోసం వదిలిన పార్కు స్థలాలను సైతం కబ్జాదారులు వదలడం లేదు. తుర్కయాంజాల్‌లోని మునగనూర్ సర్వే నంబర్ 47/1లో శ్రీరామానుజానగర్‌కాలనీ వెలసింది. ప్లాట్ నంబర్ 73లో 602 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. రూ.2.50 కోట్ల విలువైన ఈ స్థలాన్ని కొంత మంది కబ్జా చేసి, నకిలీ పత్రాలు సృష్టించారు. బంజారాహిల్స్‌లోని ఓ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలో రూ.90 లక్షలకు తాకట్టుపెట్టారు. భూ పత్రాలు పరిశీలించకుండా, లీగల్ ఒపీనియన్ తీసుకోకుండా సదరు భూమికి ఫైనాన్స్ ఎలా ఇచ్చారనే విషయం అంతుపట్టడం లేదు. ఆమనగల్లు విఠాయిపల్లి వీఎస్‌టీ ఫేజ్- 1లో మున్సిపాలిటీకి కేటాయించిన పది శాతం భూమిని వెంచర్ నిర్వాహకులు ఆక్రమించారు.

### ఆక్రమించి.. గుడిసెలు వేసి

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు పాపాయిగూడ సర్వే నంబర్లు 210, 211, 212, 213, 221, 222, 223, 224లో వంద ఎకరాల భూదాన్ భూమి ఉండగా, దీంట్లో ఇటీవల పేదలు గుడిసెలు వేసి ఆక్రమించారు. ఇదిలా ఉంటే మరో వైపు ఇదే సర్వే నంబర్లలో తమకు ఇనాం చట్టం ప్రకారం లభించిన 8 ఎకరాల భూమి ఉందని పేర్కొంటూ గడ్డం బాబయ్య కుటుంబ సభ్యులు చెబుతుండటం విశేషం. అంతేకాకుండా 1997లోనే అప్పటి ఆర్‌డీఓ తమకు ఓఆర్సీ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. చేవెళ్లలోని సర్వే నంబర్ 75లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోంది. వామపక్ష పార్టీ నేతల ఆధ్వర్యంలో ఇటీవల ఆ భూముల్లో గుడిసెలు వేసిన ఐదు మందిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఇబ్రహీంపట్నం మండలంలో సైదాబాద్ కంచె సర్వే నంబర్ 58లో ఐదెకరాల భూదాన్ భూమి ఇప్పిస్తామని చెప్పి నకిలీ పత్రాలతో అమాయకులకు ఎరవేస్తుండటం గమనార్హం.

### చెరువులు, కుంటలు సైతం

నర్కుడ నుంచి హిమాయత్‌సాగర్ వరకు ఉన్న వరద (సర్వే నంబర్ 167లోని) కాల్వను సైతం వదల్లేదు. దీన్ని పూడ్చేందుకు ప్రయత్నించగా స్థానిక రైతులు అభ్యంతరం తెలిపారు. దీంతో రియల్టర్లు వీరిపై దాడికి పాల్పడ్డారు. రాయదుర్గం ప్రశాంతిహిల్స్ సర్వే నంబర్ 69లోని 29 గుంటల ప్రభుత్వ భూమిలో కుమ్మరికుంట విస్తరించి ఉంది. దీని హద్దులను చెరిపేసి మట్టి నింపుతున్నారు. మన్నెగూడలో రెండెకరాల్లో విస్తరించి ఉన్న ఎర్రకుంట ఆనవాళ్లు కోల్పోతోంది. అల్మాస్‌గూడలోని కోమటికుంట చెరువులో మూడు వేల గజాలు, ఎర్రకుంటలో వెయ్యి గజాల స్థలం కబ్జాకు గురైంది. యాచారం మండలం నల్లవెల్లి- వెంకటేశ్వరతండాల మధ్య కల్వర్టును నామరూపాలు లేకుండా చేశారు.

## ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచండి

- ఎంపీ రంజిత్‌రెడ్డి
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పనుల పరిశీలన
- త్వరలోనే పూర్తవుతాయని వెల్లడి



అధికారులు, నాయకులతో కలిసి పనులను పరిశీలిస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

సాక్షి, రంగారెడ్డి జిల్లా:పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు త్వరలోనే పూర్తవుతాయని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు శనివారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి శ్రీశైలం బ్యాక్ వాటర్ ప్రాంతమైన నాగర్‌కర్నూలు జిల్లాలోని అనంతగిరి రిజర్వాయర్, ఉద్దండాపూర్ రిజర్వాయ్ వరకు ఉన్న 16 ప్యాకేజీల్లోని కెనాల్స్, టన్నెల్, సర్జిపూల్, పంప్ హౌస్‌లను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే సొంత ఖర్చులతో బస్సులు ఏర్పాటు చేసి చేవెళ్ల ప్రాంతంలోని ప్రజాప్రతినిధులను ప్రాజెక్ట్ సందర్శనకు తీసుకెళ్తామని ప్రకటించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నేతలతో పాటు ప్రాజెక్ట్ ఎస్‌ఈ విజయభాస్కర్‌రెడ్డి, ఇంజనీర్లు ఉన్నారు.

### అడ్మిషన్ల గడువు పొడిగింపు

మహేశ్వరం: మోడల్ స్కూల్‌లో అడ్మిషన్ల గడువును మార్చి 1వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ బాబు తెలిపారు. జనరల్ విద్యార్థులు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగ విద్యార్థులు రూ.125 ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ఏప్రిల్ 8నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. 16న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. వివరాలకు 9912617121, 9032196123 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# రూ.కోట్ల భూమికి ఎసరు



కందుకూరు పీఎస్‌లో నిందితులతో ఏసీపీ, సీఐ, ఎస్‌ఐ తదితరులు

- యజమానులు బతికుండగానే.. మరణ ధ్రువీకరణ పత్రాల సృష్టి
- 16 ఎకరాలు కొట్టేసిన కేటుగాళ్లు
- ఐదుగురి రిమాండ్ పరారీలో మరో ఇద్దరు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ అంజయ్య

కందుకూరు: భూమి యజమానులు బతికుండగానే చనిపోయినట్లు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి రూ.కోట్ల విలువైన భూమిని కొట్టేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు వారి నుంచి నగదు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను మహేశ్వరం ఏసీపీ సి.అంజయ్య వెల్లడించారు. శనివారం సాయంత్రం కందుకూరు సీఐ కృష్ణంరాజు, ఎస్‌ఐలు శ్రావణ్, కొండల్‌లతో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలోని మురళీనగర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్లు 11 నుంచి 17లలోని 32.04 ఎకరాల భూమిని హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన చక్ర హరి హర్షవర్ధన్‌రాజు,ఆయన తల్లి దేవకీదేవి కలిసి డాక్టర్ జేఆర్ రాజు ఆయుర్వేదిక్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 2018లో కొనుగోలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన వీరారెడ్డి నుంచి 19.24 ఎకరాలు, చిప్పలపల్లికి చెందిన పాలమోని రఘురామ్ నుంచి 6.07 ఎకరాలు, ధన్నారానికి చెందిన పిట్టల జంగయ్య నుంచి 5.04 ఎకరాలు, అంబటి జంగయ్య నుంచి 1.09 ఎకరాలు కొనుగోలు చేశారు. ఆ తర్వాత కరోనా కారణంగా ఆ భూముల వైపు రాలేదు.

**కుటుంబీకుల ఒత్తిడితో...**

పిట్టల జంగయ్య విక్రయించిన 5.04 ఎకరాల భూమిలో ధన్నారానికి చెందిన చుక్కా శ్రీకాంత్‌గౌడ్ మధ్యవర్తిగా వ్యవహరించాడు. ఇద్దరూ కలిసి మద్యం తాగడం, తిరగడం చేసేవారు. కాగా ఇదే భూమికి సంబంధించిన డబ్బుల విషయమై జంగయ్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మృతికి శ్రీకాంత్‌గౌడే కారణమని,భూమి డబ్బులు పూర్తిగా ఇప్పించకుండా మోసం చేసి, రిజిస్ట్రేషన్ చేయించాడని గ్రామంలో పంచాయితీ పెట్టారు. దీంతో శ్రీకాంత్‌గౌడ్ తనకున్న 3.24 ఎకరాల సొంత భూమిని మృతుడి భార్య పిట్టల అంజమ్మ పేరున 2021లో రిజిస్ట్రేషన్ చేశాడు. ఉన్న భూమి మొత్తం రిజిస్ట్రేషన్ చేయడంతో శ్రీకాంత్‌గౌడ్ ఇంట్లో ఒత్తిడి పెరిగింది. దీంతో తన స్నేహితులైన గూడూరుకు చెందిన నర్ల రాములు, తుమ్మలూరుకు చెందిన శ్రీశైలంతో కలిసి ఎలాగైనా తన భూమిని దక్కించుకోవాలని పథకం రచించాడు. కందుకూరుకు చెందిన వైఎస్‌పీ ఇంటర్‌నెట్ సెంటర్ నిర్వాహకుడు ప్రవీణ్‌కుమార్, ధరణి వెబ్‌సైట్ నిర్వాహకుడు ఎస్.వినోద్,దాసర్లపల్లికి చెందిన ఆధార్ సెంటర్ నిర్వాహకుడు మహేశ్‌లను సంప్రదించాడు. వారితో చక్రహరి హర్షవర్ధన్‌రాజు,దేవకీదేవిలు మృతి చెందినట్లుగా నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించాడు. శ్రీకాంత్‌గౌడ్ మరో స్నేహితుడు నాగోల్‌కు చెందిన రాజు ద్వారా భూమి యజమానుల్లో ఒకరిని భార్యగా, మరొకరిని కుమారుడిగా తీసుకొచ్చి నకిలీ ఆధార్ కార్డులు సృష్టించారు. వారి పేరుతో 2022 జులై 7, డిసెంబర్ 6 తేదీల్లో 16.01 ఎకరాల భూమిని విరాసత్ చేయించారు. అదే ఏడాది ఆగస్టు 10న బీఎన్‌రెడ్డి నగర్‌కు చెందిన మరో స్నేహి తుడు జగన్మోహన్‌రెడ్డి పేరుపై 5.04 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయించారు. ఇదే భూమిని ఆగస్టు 26న పిట్టల అంజమ్మ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించాడు. ఇదే రోజు గతంలో తాను పిట్టల అంజమ్మకు చేసిన 3.24 ఎకరాల భూమిని తిరిగి తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. మిగతా భూమిలో 7.07 ఎకరాలను కనకాల వెంకట్‌రెడ్డి, దావు ఉపేందర్‌రెడ్డి, పార్ల స్మృతి,దొంతుల సుభాష్‌రెడ్డి, పి.పద్మిణీరెడ్డిలకు రూ.24లక్షల చొప్పున విక్రయించి రిజిస్ట్రేషన్ చేయించారు. మిగతా 3.30 ఎకరాల భూమి నకిలీ వ్యక్తుల పేరుతోనే ఉంది. తనకు సహకరించిన ప్రవీణ్‌కుమార్‌కు రూ.3.30 లక్షలు, వినోద్, మహేశ్‌లకు కలిపి రూ.1.80 లక్షలు, నర్ల రాములకు రూ.12 లక్షలు, జగన్మోహన్‌రెడ్డికి రూ.1.50 లక్షలు, శ్రీశైలం, రాజులకు కలిపి రూ.2 లక్షలు శ్రీకాంత్‌గౌడ్ చెల్లించాడు.

**ఫిర్యాదు ఆధారంగా**

ఇదిలా ఉండగా అసలు యజమానులు ఈ ఏడాది జనవరిలో మీ సేవ సెంటర్‌కు వెళ్లి తమ భూమి వివరాలు చూసేసరికి గుట్టు రట్టయ్యింది. ఈ విషయమై జనవరి 21న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ కృష్ణంరాజు తన సిబ్బందితో విచారణ చేపట్టగా అసలు విషయం బహిర్గతమైంది. చుక్కా శ్రీకాంత్‌గౌడ్‌కు గతంలోనూ రెండు మర్డర్ కేసుల్లో దోషిగా ఉండటంతో ఆ దిశగా విచారణ చేపట్టారు. అతనితోపాటు నర్ల రాములు, ప్రవీణ్‌కుమార్, మహేశ్, వినోద్‌లను అదుపులోకి తీసుకుని వారినుంచి రూ.5.45 లక్షల నగదు,రూ.18 లక్షల చెక్కులు,5 సెల్ ఫోన్లు, కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. రాజు ఓ కేసులో రిమాండ్ ఉండగా, జగన్మోహన్‌రెడ్డి, శ్రీశైలం పరారీలో ఉన్నారు. ఇందులో రెవెన్యూ అధికారులు, ఇతరుల పాత్ర ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామని ఏసీపీ తెలిపారు. కాగా మొత్తం కేసులో పట్టాదారు పాస్‌పుస్తకంలో ఉన్న విస్తీర్ణం అంతా కాకుండా కొంత భాగమే విరాసత్ కావడం ప్రశ్నార్థకంగా మారింది.

# మత్తు కలిపి.. నగలు చోరీ

- కేసును ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు
- నిందితుడి అరెస్టు, రిమాండ్
- ఏడు తులాల బంగారు ఆభరణాలు రికవరీ

**షాద్‌నగర్:** పూరీలో మత్తు మందు కలిపి, వాటిని తిన్న మహిళ మెడలో నుంచి బంగారు ఆభరణాలు దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పట్టణ సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన వేముల శ్రీదేవిని.. మహబూబ్‌నగర్ బీకే కాలనీకి చెందిన పెర్మాల నరహరి.. పెళ్లి సంబంధాల పేరుతో పరిచయం చేసుకున్నాడు. అయితే మీ పిల్లలకు ఘడియలు బాగో లేవని, స్వామీజీ వద్ద పూజలు చేయించాలని మాయమాటలు చెప్పి ఈనెల 8న శ్రీదేవిని కొత్తకోట నుంచి షాద్‌నగర్ పరిధిలోని రామేశ్వరం ఆలయానికి రప్పించాడు. ఆమెకు తెలియకుండా పూరీలో మత్తు మందు కలిపాడు. ఇవి తిన్న శ్రీదేవి నిద్రలోకి జారుకోగానే ఆమె


నరహరి

మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు దొంగిలించి పరారయ్యాడు. కొద్దిసేపటి తర్వాత మత్తునుంచి తేరుకున్న శ్రీదేవి తాను మోసపోయిన విషయాన్ని గుర్తించి వెంటనే షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ ఫుటేజీ, ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించి శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడు గతంలోనూ నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెర్వుగట్టు జాతరలో కూడా ఓ మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు నగలు దోచినట్లు తెలిపారు. రెండు కేసులకు సంబంధించిన ఆభరణాలను రికవరీ చేశామన్నారు. ఏసీపీ కుషాల్కర్ పర్యవేక్షణలో సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ చంద్రశేఖర్, క్రైం సిబ్బంది జాకీర్, రవి, యాదగిరి, మోహన్, రాజు, రఫీ కేసును ఛేదించారు.

## ప్రాణం తీసిన శానిటైజర్

**అంబర్‌పేట:** ఒంటికి రాసుకున్న శానిటైజర్ నాలుగేళ్ల పాప ప్రాణంతీసింది. కాచిగూడలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రామ్‌లక్ష్మణ్‌రాజ్ కథనం మేరకు.. అంబర్‌పేట 6 నెంబర్‌లో నివాసం ఉంటున్న జగనాథం, రాజేశ్వరీ దంపతులకు అక్షర, ప్రీతి(4) కుమార్తెలు. రాజేశ్వరీ ఇద్దరు కుమార్తెలతో కలిసి కృష్ణానగర్‌లో ఉంటున్న పుట్టింటికి వచ్చింది. శనివారం రాజేశ్వరీ ఇంట్లో నిద్రిస్తుండగా అక్కాచెలెళ్లు ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో ఒంటికి శానిటైజర్ రాసుకున్న ప్రీతి ఆడుకునే క్రమంలో దేవుడి వద్ద వెలుగుతున్న దీపం దగ్గరికి వెళ్లడంతో మంటలంటుకున్నాయి. దీనిని గుర్తించిన ఆమె అక్క అక్షర కేకలు వేయడంతో నిద్ర మేల్కొన్న తల్లి రాజేశ్వరీ నీళ్లు చల్లి మంటలు ఆర్పివేసింది. చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

## భిక్షాటన చేస్తున్న మహిళ మృతి

**కల్వకుర్తి:** మండల కేంద్రం సమీపంలోని వెంచర్‌లో శనివారం మధ్యాహ్నం ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. సంఘటనకు సంబంధించి ఎస్‌ఐ హరిశంకర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం మండలం హర్షగూడతండాకు చెందిన సంగీత( 30కు పదేళ్ల క్రితం వివాహమైంది. భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలతో ఇద్దరూ విడిపోయారు. కొంత కాలం క్రితం జరిగిన ప్రమాదంలో భర్త మృతిచెందగా.. సంగీత భిక్షాటన చేస్తూ జీవిస్తోంది. ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఈ క్రమంలో శనివారం ఆమె మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభు త్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె సోదరుడు మేఘావత్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# 'ఆసరా' అందేదెన్నడో?

- ఓపెన్ కాని వైట్ సైట్
- ఆందోళనలో అర్హులు, దరఖాస్తుదారులు
- మీసేవ సెంటర్లు, ఎంపీడీఓ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు

**షాబాద్:** అర్హులకు 'ఆసరా' అందని ద్రాక్షగానే మిగులుతోంది. దరఖాస్తు చేసుకునేందుకు సైట్ ఓపెన్ కాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ పథకానికి జిల్లాలోని చాలామంది వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు అర్హులుగా ఉన్నారు. వీరంతా నిత్యం మీసేవ, ఎంపీడీఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. సైట్ పనిచేయడం లేదని సిబ్బంది చెప్పడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. జిల్లాలో 57 ఏళ్లు నిండిన వారితో పాటు ఎంతో మంది వికలాంగులు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పుడూ సైట్ క్లోజ్ ఉండటంపై అసహనం వ్యక్తంచేస్తున్నారు. వృద్ధాప్య పింఛన్ కలిగిన భర్త చనిపోతే.. అతని భార్య (వితంతువు) పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వీలుంది. కానీ ఆమెకు పింఛన్ ఎప్పుడు మంజూరవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అలాగే ఇతర రకాల పింఛన్లకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. జిల్లాలో 60,218 మంది వృద్ధాప్య, 48,546 వితంతు, 9,889 వికలాంగ, 895 గీత, 584 నేత, 6,364 ఒంటరి మహిళ, 82 డయాలసిస్, 569 మంది ఫైలేరియా బాధితులు పెన్షన్లు పొందుతున్నారు.

**ఉప ఎన్నికల ముందు మాత్రమే..**

2018 సాధారణ ఎన్నికల సమయంలో మళ్లీ అధికారంలోకి వస్తే 57 ఏళ్లు నిండిన వారందరికీ పెన్షన్ ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈఅంశాన్ని మేనిఫెస్టోలో పొందుపర్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈవిషయాన్నే ప్రస్తావించలేదు. 2022 సెప్టెంబర్‌లో 57 ఏళ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. అలాగే హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో ఒంటరి మహిళలు, వికలాంగులు దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ ఆప్షన్ ఇచ్చారు. కేవలం ఎలక్షన్ సందర్భంగా మాత్రమే వెసులుబాటు కల్పించారు. దీంతో ప్రభుత్వ పథకాలు ఎన్నికల స్టంట్‌గా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓటింగ్ ముగిశాక ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించకపోవడంతో అర్హులు ఆందోళన చెందుతున్నారు.

### "57 ఏళ్లు పూర్తయినా..



నాకు 57 ఏళ్లు నిండాయి. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుందామంటే సైట్ బంద్ ఉందని మీసేవ నిర్వాహకులు చెబుతున్నారు. అది ఎప్పుడు ఓపెన్ అవుతుందో ఎవరికీ తెలియదంటున్నారు. ప్రభుత్వం, అధికారులు మాలాంటివారికి పెన్షన్ అందేలా చూడాలి.

– చొక్కంపేట్ సాయన్న, చర్లగూడ

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

# ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి

**తలకొండపల్లి:** ప్రధాని నరేంద్ర మోదీదీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. వెల్జాల్‌ల్లో శనివారం రాత్రి ప్రజాగోస- బీజేపీ భరోసా శక్తి కేంద్రం కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. రైతులకు ఇప్పటికీ రుణమాఫీ వర్తించలేదని, డ్రిప్ పరికరాలు, ఎరువులు, విత్తనాలపై సబ్సిడీని ఎత్తివేసిన ఘనత కేసీఆర్ సర్కారుదేనని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్నెకరాలకు సాగు నీరు ఇస్తున్నారని ప్రశ్నించారు. దళితులకు ఇచ్చిన మూడెకరాల భూ పంపిణీ హామీ పత్తాలేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని, పల్లెల్లోనూ మద్యం ఏరులై పారుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా నుంచి దేశాన్ని కాపాడిన ఘనత ప్రధానికే దక్కిందని తెలిపారు. బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని మండిపడ్డారు. భూమి ఉన్న వారికే రైతుబీమా వర్తిస్తోందని, మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాండు, పాండుప్రసాద్, సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్ అనిల్, శేఖర్‌గౌడ్, కాసుల వెంకటేశ్వరావు, సుదర్శన్, ఎంపిటిసి హేమరాజు, మండలాధ్యక్షుడు రవిగౌడ్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ పాల్గొన్నారు.


వెల్జాల్‌లో మాట్లాడుతున్న డీకే అరుణ

---

# సాక్షి సండే క్లాసిఫైడ్స్

## Education

■ Pride Educational Society, Literacy & Cultural Organisation Reg. No.641/ 17 Brilliant Educational Institute Diploma in Business Management Diploma in Skill Development & Career Guidence, Executive Required. Ph. No. 7036776609, 8885221720 [H-787390]

## FREE TRAINING

■ PRAISE THE LORD: పేద అమ్మాయిలకు HYD-కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతితో HR+ మీడియా+ డిజి॥మా॥+ అకౌంట్స్+కంప్యూటర్‌లో 120డే ట్రైనింగ్, తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం, డిగ్రీ+ స్మార్ట్ ఫోన్ మస్ట్ ఫోన్ 9182242382. [HA-2416]

## HOME TUTIONS

■ 'Times Academy Home Tuitions' (Syllabus in 30days) 1-XII, Inter Degree (B.Sc BBA), Diploma, B.Tech, NEET, Eamcet, GRE, GMAT, Languages Handwriting & Calligraphy Regular/ Backlogs: 7658958595 [H-793282]

## Real Estate

■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవానీ & శ్రీనగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భావ్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మబడిన వారు 9948779955 [G-6425]

## BUILDING & CONSTRUCTION

■ SVS Building & Construction 1500 For Sft. కస్టమర్ చాయిస్‌తో, 100% వాస్తుతో హౌస్ కన్స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్ర.: 7032495920. [H-792823]

■ ఇల్లుకట్టి ఇవ్వబడును, అతితక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్‌ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతితక్కువ సమయంలో కన్స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219. [H-792827]

## FARM LAND FOR SALE

■ సికింద్రాబాద్ నుంచి కేవలం 15km దూరంలో 800గజాల G+3 హౌస్ With Solar + Shed + శ్రీగంధం, Fruits Plants, గార్డెన్, Just 3.5Cr useful for రెసిడెన్షియల్ cum ఆఫీస్/బిజినెస్/స్కూల్/ Farm House ఫోన్:9110563631, 9490404584. [H-776396]

■ SVT ఫాంల్యాండ్స్ & డెవలపర్స్ కేవలం 15లక్షలే 1/2 ఆరుబయట శ్రీగంధం మొక్కలతో మరియు 5సం॥లలో 10లక్షల బై బ్యాంక్ అగ్రిమెంట్, ఇవి కేవలం మొదటి 50 మందికి మాత్రమే, తుర్కపల్లి, ఫోన్: 9177619716 [HA-1015]

## FLAT FOR SALE

■ Sale / Tolet 53 Naveennagar 1000sft. 2 BHK Behind Care Road No. 1, Banjarahills, Vital Location. Rs. 53L. Neg. Ph: 9441292323. [HA-92139]

■ Manikonda-Panchavati Colony Road No. 10, 0.5Km to Darga Road, 3BHK Flat, E/F, 1st Floor, 1650 Sft. HMDA Approved Ready to Move. 100% Vastu, 24 Hrs. Water. Ph: 9848456899, 9848964499 [HA-915]

■ 2 BHK Flat for sale 1175 Sft. 3rd Floor 63,99,999/- (Negoliable) at Pragati Nagar, Hyderabad Owner going Abroad Call: 7036037660 [H-796721]

■ East Hyderabad Near Infosys Premium 3BHK Flats, Gated Community, Club House, Modern Amenities. Just Rs. 4349/- Per Sft. Call 9502759933 [H-793328]

■ 2BHK Flat For Sale 975sft Aero City H-Block, Gated Community, Adibatla, TCS Back Side, Get Ready to Occupy, Newly Constructed Falsecieling with Lights. Ph: 6304058779 [H-793612]

GAJWEL-PRAGNAPUR LAND FOR SALE 2 Acres @ Vatipally Nr. Kondapochamma Temple, Jagdevpur (M) 9505056295

■ BJ's Nirvana, 2BHK & 3BHK Deluxe Flats for Sale, Pachsheel Road No. 9, Suchitra, Ph : 9502986982, 9959564064 [HA-2658]

■ Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2 & 3 BHK, 1000sft.-1550sft. GYM, Function Hall, Play Area, Ready to Occupy Ph: 8790738313, 8008813256. [HA-982]

■ 3BHK Newly Constructed E/F Flat 2495 Sft. in Rajbhavan Road, Somajiguda Lane, B/Side Prathula Honda Showroom Call: 7013780776, 9848296785. [H-793613]

■ Ammuguda, near HP petrol Bunk Junction, New Flats 2BHK W/F & 3 BHK E/F. 2 Nos. each, 2 Dupex Houses 115 Syd. each at BHEL Avemachs colony, opp. Loyola college, Alwal, 1.5 KM to Suchitra Junction. Cont: 9848865001, 9989055098 [G-11380]

## FOR SALE

■ Boutique for Sale, Vasanth Nagar, KPHB with Counter, Cutting Table & 4 Machines in 450sft Shop. Ph: 8008900467 [H-787388]

## HOUSE FOR SALE

■ Gandhinagar Triplex House 223S/Yds Fully Furnished Excellent Interiors, Home Theatre, Internal Lift. 7032239023 [HA-92357]

■ 258 S/Y W/F Independent House in Vasantha Nagar Colony, near JNTU, Kukatpally for sale, Ph: 7032239023 [HA-92359]

■ RCI Main Road Mallapur New Indp. House, G+1 W/F 1 & 2 BHK 133yds & Plot 180 yds W/F 30ft Road G.Comm. CPNR Colony. Ph: 8121774374, 9246547274 [H-793276]

■ 2BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B.BheemReddy, Ph : 8885060741, 9700974808 [HA-10315]

■ Nagole, Bandlaguda, Vasanth Vihar function hall lane, kethan enclave,houses for sale 200sqyds 1535 Sft 1.4CR & 180sqyds 1349 Sft 1.3CR negotiable both plots are E/F only G floor construction (G+1) permission & bank loan avail owner (G.Srinivas) 9000776436 [H-792741]

■ Munaganoor Hayathnagar 404 Sq. Yds, P.No. 63 & 64 Sy.No. 64, Indp. House E/F & P.No. 68, 196 Sq.yds. S/F Plot For Sale 100% Vastu. Ph: 9010219658, 9059071317 [H-796865]

## LAND FOR SALE

■ మహేశ్వరం – మన్‌సాన్‌పల్లి – నాగారం – అమీర్‌పేట్ – దుబ్బచర్ల-శ్రీశైలం హైవేలోని భూములు మరియు ఓ-సీల్ ప్లాట్లు కొనబడును. ఫోన్: 9966521191 [H-792838]

## LEASE / RENT

■ కమర్షియల్ స్పేస్ లీజ్/రెంట్‌కు కలదు. 1st & 3rd Floor, 2424 Sft. B.N. Reddy Enclave, లింగోజీగూడలో బ్యాంక్, సూపర్‌మార్కెట్స్, లాప్స్, ఆఫీస్‌లకు అనుకూలం. ఫోన్: 6304967519, 9980099886. [H-792965]

■ Commercial Space For Lease/Rent 2200 Sft. and 1600 Sft. With Lift Standby Power & Car Parking @ Paradise Circle. Sec'bad. 9000077499, 9849941189 [H-792993]

## LEASE

■ FSCS తుర్కయంజాల్ వార్డ్ 2 గోదాములు ఒక్కొక్కటి 30వేల చ॥ అడుగుల సామర్థ్యముతో ORR దగ్గర కోహెడలో లీజుకు కలవు. ఫోన్ : 7893626721. [H-796862]

## PLOT FOR SALE

■ 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల ఈక్వల్ EMIతో రాజాపూర్ దగ్గర అన్ని డేవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA(HMDA) లేఅవుట్లో ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్. Ph: 9949695027 [HA-1022]




■ 655 Sq yds Huda Plot for sale in Bhagyanagar Colony Phase 2, Near JNTU, Kukatpally. Contact: 7032239023 [HA-92358]

■ శిరిడీలో 2500 S.ft. ప్లాట్ – సాయిబాబా వారి గుడికి 500 మీటర్ల దూరంలో అమ్మకానికి కలదు. (75 లక్షలు+ /-) సంప్ర : ✆ 83290 27004, 82089 44077 [B-786680]

■ హైదరాబాద్ టు ముంబాయి హైవేలో వర్షన్ యూనివర్సిటీ దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ వెంచర్ నందు రెసిడెన్షియల్ ప్లాట్లు అన్ని డెవలప్‌మెంట్స్ తో అవుట్ రేటులో చ॥గ॥10,000కు అమ్మబడును. ఫోన్: 7032715283. [HA-947]

■ శివరాత్రి స్పెషల్ ఆఫర్ బెంగుళూరు హైవే @ షాద్‌నగర్ DTCP అప్రూవ్డ్ (LP. No. 0003/22) హౌసింగ్ & ఓపెన్ ప్లాట్స్, 100Ft. రోడ్ ఫేసింగ్ స్వా.రి.Ready to Occupy Ph:9966752929 [H-786837]

■ JB Infra : విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో High రిటర్న్స్ DTCP ప్లాట్స్ @ 8500/- to 13,000/-. RRR దగ్గరగా సాగర్ హైవేలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 99895 84848 (రాంబాబు) [B-373]

■ 150చ॥గ॥ ఇంటి స్థలం 4 లక్షలకే విజయవాడ హైవే చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర, ఏపూరు విలేజ్ నందు GP లేఅవుట్ వెంచర్‌కి ఎదురుగా 1000చ॥ (DEL) ఇండిపెండెంట్ కలదు ఫోన్ : 9885879794 [H-796863]

■ 605గ॥ 50 శ్రీగంధం మొక్కలు 12 సం.ల మెయింటెనెన్స్‌తో 4L నారాయణఖేడ్, ముంబాయి హైవే, కోహిర్ X రోడ్, గజం. 11,111/- DTCP ఫోన్ : 9849768476 [H-787445]

■ 183 Sq. Yards, East Facing Plot for Sale, Bhagavathi Green Meadows, Kandlakoi, Gundla Pochampally Medchal. Ph: 9912247414, 8522097896 [H-796719]

■ Kukatpally, V.V Nagar Colony, 300 W/F & 267 W/F, Kondapur Shilpacentral Park 465 N/F Plots for Sale Cont: 8978754789 [H-796866]

■ HMDA and DTCP Layouts. Sanjeevani Projects Shadinagar, Kothur Bangalore Highway Open Plots new Launching Price 14,999/- Ph : 9010100756 [HA-10326]

■ Medchal: KLR NJR HMDA Layout Open Plot 200 Sq.Yards East Facing for Sale. Plot No.734, Phase: 2. Contact: 9701154143 [H-787389]

■ HMDA-DTCP YTDA Open Plots @ Adibatla, Aleru, Bibinagar, Janagam, Raigiri & Yadagirigutta, Farm Land available at Aleru & Shadnagar, Ph: 9391130997 [H-796711]

■ Attapur - Rajendra Nagar (Budvel) 705Sq.yds West 40ft Road Contact: 8125615976 [H-787373]

■ East Anandbagh, Safilguda, South Facing 346 Sq. Yds. Malkajgiri, Deendayal Nagar, South Facing 300 Sq. Yds. Contact: 8008596333 [H-787374]

■ Plot for Sale 365 Sqr.yards at Singareni Colony Saidabad Contact Gopikrishna Ph: 9949960686. [H-787381]

■ Munaganoor Hayathnagar (M), Sy.No. 72(P), 234yds (253 yds). E/F With G+1 Permission Urgent Sale. Ph : 8121774374, 9440735174 [H-793275]

■ Chakripuram-3 KM from ECIL, 200 Sq. Yds, N/F, LRS Paid, 58K/Sq.Yd, Negotiable. Ph : 9849356001 [HA-09422]

## TO-LET

■ జీడిమెట్లలో రన్నింగ్‌లో ఉన్న మెస్ అద్దెకు ఇవ్వబడును సంప్రదించండి Ph: 9848454499, 8367679977 [H-796724]

■ విజయవాడ బందర్ రోడ్డుపై గవర్నర్‌పేటలో బీసెంట్‌రోడ్ దగ్గర గోల్డ్ మరియు జ్యువెల్లర్ షాప్‌కి పనికివచ్చు సెల్లార్‌తో కలిపి 25,200 చదరపు అడు గులు ఉన్నటువంటి కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. ✆ 95422 86999 [B-1201951]

■ Kompally Rent@2BHK(W) Flat 1150sft semi furnished in Gated Community Con@7013398451 [HA-13870]

■ Financial District, Fully Furnished office space. 25k Sft. each 2 Floor. Rented to Software Company. A grade building Agents wellcome Cell: 9966557533 [H-793330]

■ 2Bedroom Flat behind Crescent Hospital in Humayun Nagar Nr. Ratnadeep Stores Available rent. Rent to be Paid by Post Dated Cheques Call: 8897139200. [H-793618]

■ Ramanthapur Ind. House for Rent in Gokhale Nagar, Suitable for Schools, Hospitals, Banks, Diagnostic Centres. G+1 (6300 Sqft.) Ph: 9246118887. [WB-52300]

## Services

■ 80G CLAIM, TAX Deduction for Donation 'Paul Foundation' (A Public Charitable Trust) Our Activities: Free Medical Camp Villages, All Social Works Ph: 7901373777 [H-792836]

■ Accounting Services we will Providing All P/F Time Accounting Services Weekly, Monthly Basis Data updating in Tally, GST, TDS, ESI, PF, IT Returns, All Regi. Ph : 6301867107. [H-793604]

## BUSINESS SERVICE

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్, ఫోన్ : 9494995999 [H-787442]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792829]

## BUSINESS OFFER

■ పర్మినెంట్ బిజినెస్ వర్క్‌ఫ్రమ్ పెట్టుబడిలేనే లైఫ్ టైమ్ మనీ మాస్టర్ ప్రాంఛైజ్ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743603 [HA-5600]

■ బ్రాయిలర్ కోళ్లు & నాటు కోళ్ల పెంపకం మరియు వాటి ఉత్పత్తి (Production) మెషినరీ విభాగంలో 1 లక్ష ఆపైన పెట్టుబడులు కావలెను. సంప్ర: 9441015276 [HA-13846]

■ ఇంటినుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TV's, AC's Mobiles కొత్తవి కొని/అమ్మబడును. EMI, Credit Card బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/ బిజినెస్ లోన్స్ ఫైనాన్స్ సౌకర్యం. ఫోన్: 9100729447. [HA-2991]

■ Invest small amount in trading company and get daily returns : 8317689472 [H-787446]

■ I Need Good Investors for my well Running Dairy Farm in Hyderabad, Further Expansion Need Investors Interested Call:9866549820. [H-792742]

■ Wanted Franchise / Agents in Hyderabad & All Telangana & All Andhra Pradesh. New Maruthi Couriers and Cargo Services Call: 9010459283 [H-793615]

## INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10083]

## MACHINERY FOR SALE

■ రన్నింగ్ బిజినెస్‌తో ఉన్న రెడీమేడ్ చపాతి మరియు పూరి తయారి యూనిట్ అమ్మకమునకు కలదు. గాజులరామారం, హైదరాబాద్. ఫోన్ : 7396798623 [H-786840]

## HEALTH CARE

■ మీకు వాలా సంవత్సరాల నుండి BP/ Sugar, కీళ్ల సమస్యలు, నరాల బలహీనత, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు, డయాబెటిస్ లాంటి సమస్యలతో బాధపడుతున్నారా? ఈ సమస్యలన్నింటికి మందులు వాడకుండా నయం కావాలనుకుంటున్నారా? సంప్ర: 6301728778 [H-793574]

## PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు నివారణ, న్యూ కన్స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282 / 8333030227. [HA-10321]

## OLD AGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్యం, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296 /7981467036/9346129997. [H-793513]

■ వృద్ధ మహిళలకి ఉచిత ఆశ్రమం, పెన్షన్ దారులకి & ఆరోగ్యవంతులకి మాత్రమే, హైదరాబాద్. ఫోన్ : 8754936909. [H-787382]

## TOURS & TRAVELS

■ గంగాపుష్కరాలు: 27-4-23, కాశీ, ముక్తినాథ్, ప్రయాగ, నేపాల్. రో.15, A/C రైలు, బస్సు, భో, వ.కర్ణాటక యాత్ర: 10-3-23. రో.8, భో.వ. బస్సు. భాగ్యలక్ష్మీటూర్స్. ఫోన్: 9397617094 [HA-92339]

■ గంగానది పుష్కరాలు 17/4, 15రో, 17రో, చార్‌ధామ్ యాత్రా 10/5, 15రో, 12రో, నేపాల్ యాత్రా 27/5, 8రో, 4n మా టూర్స్ ఫోన్: 9493652100, 6304230161. [H-787440]

■ మహర్షి యాత్రలు: 6/3 మహారాష్ట్ర 11రో., 3/4 గుజరాత్ మ.ప్ర. జ్యో.13రో.18జ్యో., 18/4 నేపాల్ -ముక్తినాథ్ కాశి 18 రో. 18జ్యో., 11/5 &25/5 & 10/6 చార్‌ధామ్ యాత్ర. 16 రో. 18 జ్యో., శర్మ ఫోన్: 8019821107 [G-6264]

## Wanted

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థనందు పనికు అనుభవం గల Rtd, Ex-Army & బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. (ఉప్పల్ ఆఫీస్) సంప్ర: 7989563904 [H-793521]

■ అన్నపూర్ణ హోమ్ కేర్ Govt Reg:లో బెడ్ కేర్, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్ స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000/– 30000/– రూమ్ + భోజన సౌకర్యం కలదు. Ph: 9390427694 [H-778973]

■ కూకట్‌పల్లి KPHB ఫేస్-1 ప్రముఖ హాస్పిటల్ నందు డే & నైట్ షిఫ్ట్‌ల కొరకు హౌస్ కీపింగ్ స్టాఫ్(స్త్రీలు) అర్జెంటుగా కావలెను. 8గం॥ డ్యూటీ, 4 వీక్లీ ఆఫ్స్, ESI, PF, + మంచి జీతం. సంప్ర: Ph: 8000888154, 9032153413 [H-793372]

■ గోమాత పైజర్లగల స్త్రీలు వారి వారి ఇండ్లోనే ఉంటూ సులభ నియమం రూపొందించి ప్రకారం చేసి కావలసిన వారికి 5000రూల నుండి 1000000రూ ల వరకు అందులలుగా అప్పు ఏర్పాటు చేసి జీతం లేదా కమీషన్ పొందు వివరములకు సంప్ర: 9502907465 [H-793709]

■ నార్సింగ్(మంచిరేవుల)లో ఒక ఇంట్లో వంట చేయడానికి ఒక మహిళా శాఖాహార వంటమనిషి కావలెను. ఫోన్ నంబర్. 9866041844. [H-793572]

■ ప్రముఖ మ్యారేజ్ బ్యూరో కొరకు బాగా మాట్లాడగల (లేడీ) టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. Qly: 10th-PG, Age: 18yr-35yr జీతం+కమీషన్ సికింద్రాబాద్ సంప్ర: 7386550413 [H-793374]

■ ఇంట్లోనే ఉండి వంట పనిచేయుటకు ఏ బాధర బందిలేని వంటమనిషి కావలెను. (బ్రాహ్మణ వైశ్య 50 సంవత్సరాలు) స్త్రీ కావలెను. సంప్రదించండి. 9100749826/ 9966157723 [H-793283]

■ లేడీ టెలికాలర్స్ కావలెను. Qly: 10th to Degree. కస్టలెన్సీ కాదు, డైరెక్ట్ జాబ్, ఫిక్స్‌డ్ సాలరీ. అడ్రస్: అమీర్‌పేట్. Contact: 9494490126 [HA-10337]

■ కోఠిలోని వైన్‌షాప్‌కి క్యాషియర్, పర్మిట్ రూమ్‌కి సూపర్‌వైజర్, స్నాక్స్ కౌంటర్‌కి సేల్స్‌మెన్, మెడికల్ షాప్‌కి కౌంటర్ సేల్స్‌మెన్ M/F, ఏజ్ 35y భోజనం+వసతి కలదు. ఆసక్తి గలవారు మాత్రమే సంప్ర: సుప్రీం ఫార్మా Ph: 7702189110 [H-793711]

■ హెల్పర్స్ M, వెల్డర్స్, ఆఫీస్ అసిస్టెంట్ M/F కావలెను. ఇండస్ట్రియల్ ప్రొడక్ట్ కంపెనీ రాణిగంజ్, సికింద్రాబాద్ 9949243077, 9849096665, hosetech99@gmail.com. [H-793620]

■ కూకట్‌పల్లి: కటింగ్ & స్టిచింగ్ తెలిసి జెంట్స్ మరియు లేడీస్ దుస్తులను కుట్టుట అనుభవం ఉన్న టైలర్లు కావలెను. ఈ రోజే సంప్రదించండి. 7032823529 [H-793621]

■ 24గం॥ ఇంట్లోనే ఉంటూ ఇంటి, వంట, బేబీ కేర్, పేషెంట్ కేర్ చేయుటకు అర్జెంటుగా 18-50 సం॥లోపు స్త్రీలు కావలెను. ఆకర్షణీయ జీతం: 15-18వేలు, రూం+భోజనం. Ph: 9398165519 [H-793332]

■ ఉన్నతి ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు Tally, MS-Office, లైఫ్ స్కిల్స్‌లో ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి జాబ్ ఇవ్వబడును. వయస్సు: 18-30సం. ఫోన్: 8977000761, 9030646371 [HA-92347]

■ ఇంటర్ BIPC ట్యూషన్ టీచర్స్ లెక్చరర్స్, BE, B.Tech., M.Tech, MBBS, MBA (ఫ్రెష్/సీల్), బి.కా. DTP డాటా ఎంట్రీ, రిపోర్టర్లు, యాంకర్లు, ఆర్టిస్ట్స్, సూ॥ై॥ హెల్పర్స్, డ్రైవర్లు జీ. 10-25K+ ఫ్రీ హాస్టల్ ✆ 9505281777. [H-792940]

■ నల్లకుంటలో గల మా ఆఫీసులో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేయుటకు అనుభవం గల అభ్యర్థులు కావలెను, జీతం: 20,000/– ఇవ్వబడును. Ph: 9701238229 [H-793570]

■ హైదరాబాద్‌లో Air Condition సర్వీస్ సెంటర్‌లో పనిచేయుటకు హెల్పర్స్, టెక్నీషియన్స్ కావలెను. జీతం: 10k-25k. Qly. 10th to Degree. ఫోన్: 9133992166 [H-792744]

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్ ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డ్యూటీ చేయగలవారు కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-793331]

■ వెంటనే కావలెను, సేల్స్ చేయుటకు లేడీస్ & జెంట్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, డిస్ట్రిబ్యూటర్స్ అన్ని ఏరియాలలో TS & AP లో కావలెను, శాలరీ: 1 లక్ష ఆపైన Ph: 7901373777, 9885690883 [H-792831]

■ హాస్పిటల్ క్యాంటీన్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. జీతం: 10వేలరకు, ఉచిత వసతి+భోజనం, వివేకానంద హాస్పిటల్ క్యాంటీన్CM క్యాంప్ ఆఫీస్ ప్రక్కన, సోమాజిగూడ ఫోన్: 9247192984 [H-786838]

■ V.B.Johnson Elevators లిఫ్ట్ కం॥కి 2-3 సం. Exp. గల మార్కెటింగ్, సిబ్బంది, కావలెను, Qly: ఇంటర్, డిగ్రీ, @ కూకట్‌పల్లి : 9154954305, 9177762495, [H-793610]

■ తార్నాక వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు ఆటో డ్రైవర్స్, హెల్పర్స్ కావలెను. సంప్రదించండి: 9849886852. [HA-10310]

■ దూలపల్లి ఏరియాలో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను, కూకట్‌పల్లి, హిమాయత్ నగర్ ఏరియాలో హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం: 12k to 14k ఫోన్ : 9059191071, [H-796802]

■ స్పాట్ జాయినింగ్, జీ: 30,000 (fixed) HDFC ICICI SBI Axis బ్యాంక్‌లో M/F ఆఫీస్ స్టాఫ్ కావలెను. All Areas. Q:10th-PG, Age: 18-30 Ph: 7997067340 [HA-13871]

■ షాద్‌నగర్, మొకిల, మణికొండ ఏరియాలో హౌస్‌కీపింగ్ (లేడీస్) అర్జెంటుగా కావలెను 9గం॥ డ్యూటీ 4 వీక్లీ ఆఫ్స్, ESI+PF+ మంచి జీతం సంప్ర: 7989638285, 9032153413 [H-793376]

■ రియల్‌ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు భరత్ నగర్, ఎర్రగడ్డ, కూకట్‌పల్లి ఏరియాలో ఉండే లేడీ బ్రాంచ్ మేనేజర్, టెలీకాలర్స్ కావలెను. జీతం: 12,000/- to 20,000/- Ph: 8121992446. [HA-92402]

■ కోఠిలోని మినరల్ వాటర్ కోసం మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ ఇంచార్జ్, సేల్స్‌మెన్ 3 & 4 వీలర్ గూడ్స్ డ్రైవర్, హెల్పర్ కావలెను పార్ట్/ఫుల్ టైం ఏజ్ 35y లోపు. వసతి+భోజనం. సంప్ర: సుప్రీం ఫార్మా. Ph: 9100694017 [H-796723]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10084]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేల వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588 [G-781904]

■ కృషి హోంకేర్ నందు 24/7 ఇంట్లోనే ఉంటూ ఇంటిపని, వంటపని, బేబీకేర్ చేయుటకు ఆడవాళ్ళు కావలెను. ఫ్రీవసతి+భోజనం, ఏజెంట్స్ కావలెను. ఫోన్ 7386865568, 9963632861 [H-786841]

■ Kukatpally లోని ప్రముఖ షాపులో పని చేయుటకు మనుషులు కావలెను, చదువు లేకపోయినా/ అనుభవం లేకపోయిన. సంప్ర : 9177123660, 8885671401. [H-792832]

■ ప్రముఖ ట్రావెల్ కంపెనీలో వెంటనే చేరండి. హైదరాబాద్ అంతటా పని చేయుటకు కావలెను. ఆటోమెటిక్ కార్ ప్రాబ్లమ్ ఉండదు. జీతం: 17,600 – 20,000 P/M + కుటుంబానికి ప్రైవేట్ ఇన్సూరెన్స్ + పిల్లల చదువు కోసం చేయూత ఉంటుంది. సంప్ర: 040-49170007. [QA-1732]

■ హైటెక్ సిటీ హైట్స్‌లో గల మా కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్, కావలెను 8 గంటలు జీతం: 12,000/- మరియు 13,500/-, సంప్ర: Ph: 9246355129, 8096360669. [H-793569]

■ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పని చేయుటకు బ్రాహ్మణ వంట మనిషి ఆయాలు వార్డ్ బాయ్స్ కావలెను. మంచి జీతం, ఉచిత వసతి భోజన సౌకర్యం. ఫోన్: 9246241153 / 9246201153. [H-778972]

■ ప్రహస్య బేబీకేర్ పిల్లలను చూడటానికి, పెద్దలకు సేవ చేయటానికి మహిళలు కావలెను. 12 Hrs or 24 Hrs, హైదరాబాద్. ఫోన్ : 9533909627, 8125784389. [H-787377]

■ బోలేచౌకిలోని ప్రముఖ కంపెనీ కొరకు కట్టింగ్, ప్యాకింగ్ హెల్పర్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. జీతం: 9గం -9000/-, 12గం -12000/-, సంప్ర: 9951629777, 9059423396 [HA-13869]

■ ప్రముఖ కొరియర్ సంస్థ World First నందు చందానగర్ కొండాపూర్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి బ్రాంచ్‌లో పనిచేయుటకు పరిసర ప్రాంతాల పిక్అప్ & డెలివరీ బాయ్స్ కావలెను. 7799994504, 7799994502 [H-796809]

■ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు హెల్పర్స్ మేల్/ఫిమేల్ పార్ట్ టైం భారత్ పెట్రోలియం సంగీత్ క్రాస్ రోడ్ సికింద్రాబాద్ పర్సనల్‌గా కలవండి టైం 10.00am to 5.00 pm ఫోన్: 8501879305. [HA-28886]

■ ఉప్పల్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ వంట చేయుటకు భార్యా/భర్తలు మరియు హెల్పర్స్ కావలెను. సంప్రదించండి: 9848239955, 9573736363. [H-793616]

■ Pest Controal ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం గల టెక్నీషియన్స్, హెల్పర్స్ కావలెను. స్పాట్ జాయినింగ్. Near by Bowenpally Call: 8466959595. [H-793617]

■ అజీజ్ నగర్ గేట్ దగ్గరలో ఇంజనీరింగ్ కాలేజీ లో పనిచేయుటకు హెల్పర్లు (M/F), స్వీపర్లు కావలెను. స్వరూప 9704700605, ఎం. జ్యోతి మూర్తి 9849079995. [HA-10331]

■ అజీజ్ నగర్ లో స్కూల్ కి సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ సూపర్ వైజర్స్ హెల్పర్లు కావలెను. నరేష్ 7386173670, ఎం. జ్యోతి మూర్తి 9849079995. [HA-10330]

■ ప్రభుత్వ రంగ సంస్థ Hydలో ఔట్‌సోర్సింగ్ విధానంపై క్లార్క్‌హెల్పర్స్ - 14624/-, డ్రైవర్స్-17624/-అ॥మెకానిక్స్-14624/-(ఐటిఐ)అటెండర్స్-12000/-, వ.21-45. ఫోన్:6300238845 [HA-10329]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగుళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792835]

■ బ్రాహ్మణ వంట మనిషి కావలెను. భార్యభర్తలకు ఉచిత వసతి, భోజనం. పిల్లలుంటే స్కూల్ విద్య ఉచితం. వేములవాడ. సెల్: 9246932088. [KA- 11526]

■ Office Asst. (M/F), Field Executives (M), Legal Officers (M) (Retd. court emp. pref) S. 12 K to 40K. Office at DSNR, T.10am - 6pm, Ph: 7989951712 [H-793575]

■ H-1B Filling Started for 2023-24 Season Contact: Shiva. 8866270344, 8019233415 [H-793520]

■ For A Healthy & Wealthy Career In Life Please Send Resume to careeratvinsuremax@gmail.com Age: 28yrs & Above WhatsApp: 9618136859 [H-793619]

■ Wanted Sales Executives or Profesional Team Selling Residential Flats & Open Plots at Aramghar, Shamshabad Area. Call: 040-23312183, 9440499941, Email: yashvelaminates@gmail.com. [H-1610]

■ Banking Collections Field Executive Salary: 15,000 + Good Incenlive (2 Wheeler Must) Address: 6-3-191/C/1, Fortune 9, 2nd Floor, Opposite Yashodha Hospital Road, Somaji guda, Hyderabad - 500082 Contact Numbers: 8220640613/ 7305045987 [HA-9777]

■ Hotel Sitara Grand RC Puram Lingampally, Required F&B Managers, Front Office Executives, Captains, Stewards, Kitchen Staff. Ph : 9346055090, 8885157389, 7330665555. [H-793373]

■ Wanted lady Tele callers to work at loans section. Office @ vanasthalipuram. good salary plus incentives. Contact: 9866316255 [H-793333]

■ A Multi Brand Showroom Req. Sales Persons (Male only) 2-3 yrs Exp. in building meterial industry Age 20-40yrs @ Miyapur. 9966252220, 8309289292 [H-793614]

■ Famous Infra Co. Looking for Exp. Managers Prefer: RTD /VRS Employees, Salary / Commission Base up to 5Lakhs. Ph : 9704923618, 7207713145. [HA-10314]

■ Wanted Male Office Assistant having Tally knowledge near Balanagar area Shi Balaji Enterprises. 9247109579 [H-787447]

■ Wanted Telecallers And Marketing Executive For Real Estate company' On Salary Basis+Incentives (Open Plot Rs. 7500/- per Sq yd. Srishailam Highway) Call: 9160656059 [H-793377]

■ Wanted Female Receptionist/ Female Supervisor/ for a Hospital. Good Salary provided. Sameer Hospital, Near Gowtham Model School Opposite Andhra Bank, Mehdipatnam. Contact: Roshan 9246549091 [HA-92363]

■ Required B.Pharm / D.Pharm / B.Sc (1-2yrs) Exp. for Production Coordinator, Walk-Ins @ 195, Vayupuri, Near ECIL, Contact : 9949994362 [HA-92215]

■ Wanted Accountant & Supervisor for manufacturing unit at pasha mylaram Mail : info@kondapallyforgings.com Cell: 8886273000 [KM-6680]

■ Required Marketing Executives for Real estate company, Salary 15k - 20k + Incentives P/M: 9391661049 [HA-92237]

■ Wanted Female Telecaller & Male Mktg Exe. to Pick the documents. Salary 15K+Inc. Office Alwal Ph:8074951244, 8074977501 [HA-92313]

## FACULTY TEACHERS

■ Wanted Qualified and Experienced Teachers for Pre-Primary and for Primary-English, Social Studies, Science, Math's Computer & Hindi. Submit Resume before 6/03/23, Little Flower School (CBSE), Uppal, Hyd Ph: 7673960153, littleflowerschooluppal@gmail.com [HA-10748]

■ Walk in interview at Pranav International School, IDPL, Maruthi Nagar for qualified & Experienced Pre-Primary, Primary and Secondary Class Teachers for all subjects including P.E.T, Art & Craft, Librarian, ICT from 27th Feb-4th March. 10 am to 2pm. Mail your resume to pranavtheschool@gmail.com Contact Number. 7993361824, 7093904002 [HA-2660]

## గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.